# మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి - ఆప్టా రాష్ట్ర కార్యవర్గ తీర్మానం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

ఏపిప్రైమరీ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఏజిఎస్ గణపతి రావు అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్‌రావు పర్యవేక్షణలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎజిఎస్ గణపతి రావు మాట్లా డుతూ.. జీఓ నెంబర్ 117 రద్దు చేసి ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలు 1 నుంచి 5 తరగతులు పునరుద్దరణ చేయాలని, రాష్ట్ర ప్రభు త్వం వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించి 12వ పే రివిజన్ కమిషన్ నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్‌రావు మాట్లా డుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రాథమిక ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని తద్వారా ప్రభుత్వంకు ప్రాథమిక విద్యపై ప్రత్యేక ఆసక్తి కల్పించాలన్నారు. పాఠశాలల్లో నిత్యం ఉన్న యాప్‌ల భారాన్ని తగ్గించాలన్నారు.

సిపిఎస్, జిపిఎస్‌లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరణచేసే వరకు పోరాటం చేయాలని రాష్ట్ర అసోషియేట్ ప్రెసిడెంట్ మహాడి పిలుపునిచ్చారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్.మురళీమోహన్ మాట్లాడుతూ.. ఎంటిఎస్ ఉపాధ్యాయుల సర్వీసును క్రమబద్ధీకరణ చేయాలని, జిల్లా పరిషత్ మున్సిపల్ పాఠవాలలో పని చేస్తు న్న ఆర్ట్, క్రాఫ్ట్ కాంట్రాక్టు పిటిపిఐ టీచర్లకు మినిమం టైం స్కేల్ ఇవ్వా లన్నారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు గోపాల్‌మాట్లాడుతూ.. గతంలో ఉన్న విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని విద్యా హక్కు చట్టం ప్రకారం నిర్ణయిం చాలన్నారు. కొత్త పిఆర్‌సిలో హెచ్‌ఆర్ఏ రేట్లు పదవ పిఆర్‌సిలో ఉండేలా నిర్ణయించాలన్నారు. అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంక టరత్నం మాట్లాడుతూ.. 12 ఏళ్ల సర్వీసు పూర్తి చేసినటువంటి సెకండ్‌గ్రేడ్ ఉపాధ్యా యులకు స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌గా పరిగణించాలని తల్లికి వందనం ద్వారా ఇచ్చే ఆర్థికలబ్దిని ప్రభు త్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మాత్రమే వర్తింప చేయాలని,



మాట్లాడుతున్న ఆప్టా రాష్ట్ర కార్యవర్గ తీర్మానం

సీఎంఎఫ్ ఎస్‌లో ఇప్పటివరకు పెండిం గ్‌లో ఉన్న బిల్లులను వెంటనే రిలీజ్ చేయా లని, కామన్ సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ ఉపాధ్యాయులకు ప్రతి నెల ప్రమోషన్లను జరిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు జిల్లా అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికల్లో డిగ్రీ అర్హత కలిగి నటువంటి ఎస్జీటీలకు ఓటు హక్కును కల్పించాలన్నారు. ఈ విషయాలు అన్నిటిపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ఏకగ్రీవంగా ఆమోదించారు. దీనిపై ప్రభుత్వంకు ప్రతినిధ్యం చేయాలని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి శంకర్ మూర్తి, జిల్లా అసోషియేట్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు నారాయణ, కుళ్లాయప్ప, సూర్య నారాయణ, నరేష్, వలి, సుంకన్న, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పల్లె పండుగ వారోత్సవాలు
### - గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ

పామిడి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామ పంచాయితీల్లో ఈ నెల 14వ తేది నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలు ఆదివా రం ముగిశాయి. మండల పరి ధిలోని గజరాంపల్లి, కత్రిమల, కట్టికింద పల్లి గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల మధ్య పల్లె పండుగ పంచాయితీ వారోత్స వాలను నిర్వహించిన అధికా రులు వివిధ అభివృద్ది పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శిలు షామీర్, రఫీ, రామాంజినేయులు మాట్లాడుతూ.. పల్లె పండుగతో గ్రామీణ రోడ్లకు మహర్ధశ కలుగుతుందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేస్తూ ఆదర్శ వంతంగా తీర్చి దిద్దటమే ప్రభుత్వ లక్ష్యం అంటూ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజతో శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలిపారు. టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి మాట్లాడుతూ.. అధికారులు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్దితో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ పంచా యితీ, సచివాలయ ఉద్యోగులు, గ్రామీణ ఉపాధిహామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరూ తల్లి పేరు మీద ఒక చెట్టు నాటాలి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

యువజన వ్యవహారాలు క్రీడ ల మంత్రిత్వ శాఖ భారత ప్రభు త్వం, మై భారత్, నెహ్రూ యు వ కేంద్రం, ప్రగతి పథకం యూ త్ అసోషియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ యువ కేంద్ర సమావేశ మందిరంలో యువతకు ఏక్ పేడ్ మా కా నా మ్ పేరు మీదుగా క్విజ్, వక్తృత్వ, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహశీల్దార్ సాకే గోపినాథ్, హరీష్‌కుమార్‌యాదవ్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్‌కుమార్ యా దవ్, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, రాష్ట్ర పతి అవార్డు గ్రహీత జీవన్‌కుమార్, సెంట్రల్ ట్రస్ట్ యూనివర్సిటీ పాకల్టీ ఓ, ప్రణతి పా ల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క రూ విరివిగా చెట్లను నాటాలి అని పేర్కొన్నారు. అలాగే నాటిన చెట్లను పరిరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషి యేషన్ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు వై.పవన్, జి.నందిత, ప్రెం ల్లా, దేవహర్ష, జాతీయ యువ కార్యకర్తలు, యువతీ యువకులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు

కూడేరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్‌ను అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పి. కూడేరు మండ లంలోని పి.నా రాయణ పురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పలు సమస్యలపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రితో వారు మాట్లాడుతూ.. పి.నారాయణపురం గ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయాలని అలాగే ఎస్సీ కాలనీకి మినరల్ వాటర్‌ప్లాంట్, ఎస్సీ కాలనీకి ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించమని అలాగే పి.నారాయణపురం గ్రామం నుంచి ఎంఎం హల్లి గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరు చేయానలి గ్రామ సర్పంచు హనుమం తరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తూ విన్నవించారు. అందుకు మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూ లంగా స్పందిస్తూ విన్నవించడం జరిగింది. అందుకు మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్ నరసింహులు, పి.నారాయణపురం తెలుగుదేశంపార్టీ బిసి నాయకులు, బోయ ఓబుళపతి, బోయ హనుమంతు,జక్క మధు, తెలుగుదేశ ంపార్టీ ఎస్సీ సెల్ నాయకులు జె.లక్ష్మన్న, తెలుగు యువత నాయకులు హరీష్, పవన్ కళ్యాణ్‌హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## పోతుల లక్ష్మినరసింహులుకు శుభాకాంక్షలు తెలిపిన పద్మాశాలి సంఘ సభ్యులు

అనంతపురం రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

రాష్ట్ర పద్మాశాలి సంక్షేమ , అబి .వృద్ది కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎం పికైన పోతుల లక్ష్మినరసింహులు రాష్ట్రంలోని పద్మాశాలి కులస్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయాలని పద్మాశాలి సంఘం సభ్యు లు పుత్తా కొండమీద రాయు డు, పుత్తా ఎర్రిస్వామి,పుత్తా రాజా, పుత్తా సంగప్ప ,పుత్తా అక్కుల ప్ప,పుత్తా ఆదినారాయ ణ,పుత్తా వినయ్,పుత్తా అభి,పుత్తా అరవంద్,పుత్తా చిన్న కొండ,పుత్తా లక్ష్మినారా యణ,జింకా నాగభూషణం, జింకా వెంకటేష్, జింకా కుమార్‌బాబు,జింకా రామలింగ,జింకా శ్రీనివాసులు, మెటీ కలు రామకృష్ణ,దేవరకొండ రామాంజినేయులు,దేవరకొండ ఈశ్వ రయ్య, దేవరకొండ రమణ,దేవరకొండ సాయి,దేవరకండ మహేష్, కుంటీ మల ప్రభాకర్,కుంటీమల ప్రసాద్,కట్టా శీనా,జానపాటీ కృష్ణమూర్తిఆదివారం


పోతుల లక్ష్మినరసింహులుకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలుపుతున్న పద్మాశాలి సంఘ సభ్యులు.

## ఓపిఎస్ అమలు చేయాలని మంత్రికి వినతి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

సిపిఎస్ అమలు తేదికి ముం దు వెలువడిన నోటిఫికే షన్‌ల ద్వారా నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర మెమో 57 ప్రకారం ఓపి ఎస్ వర్తింపచే యాలని కోరుతూ డిఎస్‌సి- 2023 ఉపాధ్యాయ ఫోరం ఆధ్వ ర్యం లో ఆదివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్‌ను ఉద్యోగ, ఉపాధ్యాయులుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూ లంగా స్పందించి సమస్య పరిష్కారంకు కృషి చేస్తానని హామీ వచ్చారు. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.


మంత్రికి వినతిపత్రం అంజదేస్తున్న దృశ్యం

## రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో గ్రామ సభలు
### - రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్

కూడేరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

కూడేరు మ ండలంలోని పలు గ్రామ రెవెన్యూ పరిధిలోని సమగ్ర భూ రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో మంగళవారం బుధవారం గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 22వ తేది రెవెన్యూ గ్రామాలైన తిమ్మాపురం, ఎంఎం హళ్లి గ్రామాల్లో అలాగే 23న చోళసముద్రం గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ ఆయా గ్రామాలలో భూ విస్తీర్ణంలో వ్యత్యా సం, భూ స్వభావంలో తేడా, పేర్లలో తప్పులు ఒప్పులు, ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కాకపోవడం, గట్టు హద్దులు నిర్ణయి ంచు ఏమైనా తేడాలు ఉన్నచో వాటి అభ్యంతరాలను గ్రామ సభలో ప్రజల ద్వారా స్వీకరిస్తామన్నారు. అనంతరం గ్రామ సభల నుంచి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నవంబర్ 15లోపల ప్రజలు ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## కూడేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి
### - ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు తెదేపా నాయకులు వినతి

కూడేరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గ కూ డేరు మండలంను కరువు మండ లంగా ప్రకటించాలని కూడేరు మండలం తెలుగుదేశం పార్టీ నా యకులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరు ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కూడేరు మండల వ్యాప్తంగా రైతులు వ్యవసాయంపైనే ఎక్కువగా ఆధారపడి జీవిస్తు న్నారని, రైతాంగం పలు రకాల పంటలపై లక్షలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తున్నారని, పెట్టిన పంట రైతు చేతికి వచ్చే సరికి వాతావరణంలోని మార్పులు కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కావున కూడేరు మండల రైతాంగాన్ని ఆదుకోవాలని తమ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా తేదేపా నాయకులు ఆర్థిక మ ంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచు లలితమ్మ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, కె.బొ మ్మయ్య, వెంకటేషులు, ఏ.బీమన్న, చిన్న ఈశ్వరయ్య, బి.శివప్రసాద్, ఎస్. సుధాకర్, నారాయణస్వామి, కె.మల్లోబులు, వై.ధనుంజయ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.


మంత్రికి వినతిపత్రం అంజదేస్తున్న తేదేపా నాయకులు

## వాహనాల తనిఖీ

శింగనమల, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని గార్లదిన్నె రోడ్డు వద్ద ఆదివారం ఎస్ఐ శర త్ చంద్ర వాహన తనిఖీలు చేశా రు. ఈ సందర్భంగా ఆయన ని బంధనలు పాటించని వారికి జ రిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఎస్ ఐ చిదంబరప్ప పోలీసులు ఉన్నారు.


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

## తాత్కాలిక మెరిట్ జాబితాపై అభ్యంతరాలు తెలపండి
### సోమవారం సాయంత్రం 4 గంటల వరకు గడువు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులలో నియామ కము కోసం దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల ధృవపత్రాలను ఈనెల 18వ తేదీ పరిశీలన చేశామని, పరిశీలన అనంతరము అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జా బితాను సమగ్రశిక్ష బ్లాగ్‌స్పాట్‌లో అందుబాటులో ఉంచామని, ఈ జాబితాపై అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వారి అభ్యంతరాలను ఈనెల 21వ తేదీ (సోమవారం) సాయంత్రం 4 గంటల లోపు అనంతపురం సమగ్రశిక్ష కార్యాలయంలో అందజేయాలని ఏపీసీ వి.నాగరాజు ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకంగా, ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారంగానే చేస్తున్నామన్నారు.

---

ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసిఆయనకు పుష్పగుచ్చా ంఅందజేసి శాలువా పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు పద్మాశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులును రాష్ట్రంలోని పద్మాశాలి కులస్థుల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేసి జిల్లాలోని పద్మాశాలి కులస్థులు పడుతున్న కష్టలు, ఇబ్బం దులను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పద్మాశాలి కులస్థుల అభివృద్ధి పాటు పడాలని పోతుల లక్ష్మినరసింహులుంతో తప్పకుండా పద్మాశాలి కులస్థులకు నిత్యం అందుబాటులో ఉండి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు అందించే విధంగా నా వంతు కృషి చేస్తాన్నాని సంఘ సభ్యులకు తెలియజేశారు.

# కదిరి టూ గోరంట్ల జాతీయ రహదారిపై వెళ్లాలంటే నడుం విరగాల్సిందే..
## - ఈ రోడ్డు తిరిగే వాహనాల్లో వెళ్లే గర్బిణీల పరిస్థితి మరీ భయంకర నరకయాతనే

అనంతపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లాలో కదిరి నుంచి గోరంట్లకు వెళ్లే జాతీయ రోడ్డుపై ఆర్టిసిలో ప్రయాణించే వారు రోజు దుమ్ము, ధూళిలో నిత్య ప్రయాణం చేయాల్సిందే. అయితే సంబంధిత కాంట్రాక్టర్‌కు, ఆర్ అండ్ బి అధికారులకు ఇవేవీ పట్టడం లేదని ఆ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఏమైతేనేం మా పైసలు మాకు వస్తే చాలు అని పైపైన పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని బలంగా ఆరోపణలు ఉన్నాయి. కదిరి నుంచి ఓడి చెరువు వయా గోరంట్ల వరకు వెళ్లే ప్రధాన రహదారి చాలా అధ్వానంగా ఉంది. రోడ్‌పై వెలితే నరకయాతన అనుభవించాల్సి ఉంది. కదిరి నుంచి బెంగళూరు, హిందూపురం, గోరంట్ల నిత్యం వందలాది ఆర్టిసి బస్సులు, ప్రైవేట్ వాహనాలు ప్రయాణిస్తాయి.

వీటిలో ప్రయాణం చేసే ప్రజలు అర చేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు పనులు చేసే నిర్వాహకులు కనీస నిబంధనలు పాటించకుండా ప్రజలతో చెలగాటం ఆడుతు న్నారు. ప్రజల ప్రాణాలను ఏ మాత్రం లెక్క చేయకుండా గత వైసీపీ పాలన లో ఈ జాతీయ రహదారి పనులను సునాయాసంగా దక్కించుకున్న కాంట్రా క్టర్లు ఎంతో నిర్లక్ష్యంతో ఈ రోడ్డు పనులు చేస్తు న్నారని విమర్శలు ఉన్నాయి. టిడిపి ప్రభుత్వం వచ్చి నాలుగు మాసాలు అవుతున్నా ఎవరు పట్టించుకో కపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు పనులు మమ అనిపిస్తూ కనీసం మట్టి రోడ్డుపై నీళ్లు వదలకుండా, గుంతలపై మట్టి వేయకు ండా ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఆ రహదారుల పనులకు అటవీ ప్రాంతాల్లో ఉన్న మ ట్టి, గుట్టలు, రాళ్లు పిండి చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి క ఒడుతున్నారు. కాంట్రాక్టర్ ఎంతో నిర్లక్ష్యంగా ఈ రోడ్డు పనులు చేస్తున్న ప్పటికీ జాతీయ రమదారి ఉన్నతాధికారులు ఇవేవీ మాకేమీ పట్టరాని వారీగా గాలికి వదిలేశారని ఆరోపణలు ఉన్నాయి. నిత్యం ఈ రూట్లలో నడిచే ఆర్టిసి పట్టారాని వారీగా గాలికి వదిలేశారని ఆరోపణలు ఉన్నాయి. నిత్యం ఈ రూట్ లో నడిచే ఆర్టిసి బస్సులో ప్రయాణం చేసే వృద్దులు, గర్బిణులు, అనారోగ్య ంతో బాధపడుతున్న వారి పరిస్థితి వర్ణనాతీతం. ఆర్టిసి బస్సులో ప్రయాణం చేస్తే ఉన్న నడుములు విరగొట్టుకోవాలి. ద్విచక్ర వాహనంపై వెళ్లాలంటే ముడ్డి పూసలు విరిగిపోవాలి. ఆటోలు, కారులో వెళ్లాలంటే నరకం చూడాల్సిందే. కనీసం అత్యవసర వాహనాలు 108లో వెళ్తే వారి ప్రాణాలు గోవిందా అని స్థితిలో అధ్వానంగా రోడ్లు ఉన్నాయి. ప్రజల ప్రాణాలతో రహదారి పనుల నిర్వాహకులు, ఆర్ అండ్ బి అధికారులు చెలగాటం ఆడు తున్నారు. ఈ కాంట్రాక్టర్లు అమానుషంగా రోడ్డు పనులు చేపట్టి ప్రజలతో ఆకుంటున్నారు. ఇదేమి అని అడిగే నాథుడే లేకుండా పోయారు. ఇంత నిర్లక్ష్యంగా జాతీయ రహదారి పనులను నిర్వహిస్తున్న సంబంధిత కాంట్రాక్ట్ నిర్వహకులపైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ట్విట్టర్, ఫేస్ బుక్, మెయిల్ ద్వారా ఈ ప్రాంత ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా...... అనంత రూరల్ మండల నూతన సిఐ యన్.శేఖర్.

అనంతపురం రూరల్,అక్టోబర్ 20 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలంలో శాంతి భద్ర తల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సిఐ యన్.శేఖర్ తెలిపారు. అన్నమయ్య జిల్లాలో విధులు నిర్వహించే సిఐ యన్. శేఖర్‌ను అనంత రూరల్ మండల నూతన బదిలీ చేయడంతో ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సిఐ యన్. శేఖర్‌కు, ఎస్ఐ రాం బాబు, పోలీసు స్టేషన్ సిబ్బంది పు ష్పగు చ్చాం అందజేసి స్వాగతం పలికారు. అదే వి ధంగా పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాల వారు ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలసి ఆయన కు పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ మాట్లాడుతూ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరికి అం దుబాటులో ఉంటు వారికి ఏ సమస్యలు వచ్చిన వాటీని పరిష్కరించి మండ లంలో శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని రౌడీ షీటర్లను స్టేషన్‌కు పిలి పించి కౌన్సిలింగ్ ఇచ్చి మండలంలో శాంతి, భద్రతలకు ఎలాంటీ విఘా తం కలిగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రౌడీ షీటర్లను హెచ్చరించారు.


నూతన సిఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న యన్.శేఖర్

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన రూరల్ సిఐ యన్.శేఖర్

అనంతపురం రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన యన్.శేఖర్ ఆది వారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కల సి ఆమెకు పుష్పగుచ్చాం అందజేసి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మా ట్లాడుతూ రూరల్ మండలం లోని అన్ని గ్రామాల ప్రజలందరికి అందు బాటులో ఉంటు వివిధ సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజల సమ స్య లు తెలుసుకుని ఆ సమస్యలను ఏప్పటీకి అప్పుడు పార్టీలకు అతీతంగా పరిష్కరించి మండలంలో శాంతి భద్రతలకు ఏలాంటీ సమస్యలు తలెత కుండా చర్యలు తీసుకోవాలని నూతన సిఐ యన.శేఖర్‌కు తెలియజేశారు.


ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగు చ్చాం అందజేస్తున్న రూరల్ సిఐ

## ఆలూరులో పల్లె పండుగ

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరు గ్రా మంలో ఆదివారం పల్లె పం డుగ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. గ్రామీణ ప్రాంతాల్లో అభి వృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమ ంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు తిరుపాల్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఉపాధి హామీ ఆదినారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

## నేడు మెగా రక్తదాన శిబిరం

యాడికి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో లయన్స్‌క్లబ్ కార్యాలయంలో సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 18 నుండి 60 సంవత్సరాలలోపు ఆరోగ్యవంతులైన వారు రక్తదానం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రక్తదానం చేసి సమాజసేవలో పాల్గొనాలని సంఘం సభ్యులు కోరారు.

## ధనార్జన వీడి రైతు సమస్యలపై దృష్టి సారించండి

( మొదటి పేజీ తరువాయి ) ఆదుకోవాల్సిన అవసరం ప్రజా ప్రతినిధులపై ఎంతైనా ఉందన్నారు. అయితే అందుకు భిన్నంగా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ఎ న్నికలు ముగిసిన నాటి నుంచి ఇసుక, మద్యం సిండికెట్లపై ఆదాయాల కోసం తాపత్రయం పడుతున్నారే తప్పా సాగునీటిని అందించడంలో విఫలం అవుతున్నారని విమర్శించారు. హెచ్ఎల్‌సి ద్వారా 14 టీఎంసీలు నీరు వచ్చిందని అధికారులు చెబుతున్నా, 7 నుంచి 8 టీఎంసీలకు లెక్కలు చెబుతున్నారని మిగిలిన నీరు ఎక్కడికి పోతుందో కూడా ప్రజా ప్రతినిధులు కనీసం కమిషన్ కూడా చేయలేక పోతున్నారన్నారు. అదే విధంగా శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టుల్లో పొంగి పొర్లుతున్నా జిల్లాలోని కాలువలకు నీరు తీసుకురావడం లేదని, రైతులు మాత్రం నీరు వస్తుందన్న ఆశతో నారుమళ్లు కూడా వేసుకుని ఎదురు చూస్తున్నారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ఖరీఫ్ ప్రారంభంలో తక్కువ వర్షాలతో పంటలు దిగుబడి లేక నష్టపోయారన్నారు. అయితే తుఫాను నష్టానికి ఎంత ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయో కూడా ప్రజా ప్రతినిధులు పట్టించు కోవడం లేదన్నారు. ఎరువులు అందుబాటులో లేవని, బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకుం టున్నారని విమర్శించారు. రబికి కూడా గతంలో ఉన్న సబ్సిడిని తగ్గించి ఇస్తున్నారని, జిల్లాలో ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా సబ్సిడిని అందించేలా జిల్లా ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే చేయాలని, ప్రజా సమస్యలపై కనీసం టిడిపి ప్రజా ప్రతిని ధులంతా కూర్చుని కూడా మాట్లాడలేకపోతుండటం దురదృష్టకర మన్నారు. జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కీలకమైన వేదిక జడ్పి సర్వసభ్య సమావేశం అని అలాంటి సమావేశానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులతోపాటు కలెక్టర్ వంటి కీలక అధికారులు కూడా హాజరు కాకపోవ డం దురదృష్ట కరమన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి జిల్లాలోని రైతాంగానికి విద్యు త్ కనెక్షన్లు ఇవ్వడం లేదని వాటిని అందించే దిశగా ప్రజా ప్రతినిధులు పని చేయాలన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని ముగ్గురు మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎంపిలు, ముఖ్యమంత్రి ద ృష్టికి జిల్లా సమస్యలను తీసుకెళ్లి ప్రజల ను ఆదుకునేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో రైతాంగాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే వైసీపీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు కార్యచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు.

## రహదారులకు ఇరువైపులా ముళ్లకంపల తొలగింపు

యల్లనూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని తిరు మలా పురం గ్రామంలో తోట లకు వెళ్లే రహదారు లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంపచె ట్లను సర్ప ంచు రామాంజుల రెడ్డి ఆదివారం దగ్గరుండి జెసిబి తో తొలగించారు. రహదా రులకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి తోటలకు వెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇది గమనించిన సర్పంచు రామాంజులరెడ్డి సర్పంచు నిధులతో జెసిబిని ఏర్పాటు చేయించి కంపచెట్లను తొలగించారు. దీంతో రైతులు సర్పంచుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.


ముళ్లకంప లను తొలగిస్తున్న సర్పంచు రామాంజులరెడ్డి

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పుట్లూరు విద్యార్థి ఎంపికన

పుట్లూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

అనంతపురంలోని ఆర్డీటి గ్రౌండ్‌లో శనివారం జరిగిన కబడ్డీ సెలక్షన్స్‌లో పుట్లూరు జెడ్‌పిహెచ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భరత్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి.సురేష్‌బాబు, పిడి మురళి తెలిపారు. అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో భరత్ పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన భరత్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై విద్యార్థి భరత్

## చదువులో రాణించలేక ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

పుట్లూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

చదువులో రాణించలేక ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బాలాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ హేమాద్రి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బాలాపురం గ్రామానికి చెందిన దేవరశెట్టి నారాయణస్వామి కుమార్తె జయశ్రీ (16) అనంతపురంలోని శ్రీసాయి జూనియర్ కళాశాలలో ఎంపిసి మొదటి సంతవ్సరం చదు వుతోంది. దసరా సెలవులు రావడంతో జయశ్రీ ఇంటికి వచ్చింది. అయితే మ్యాథ్స్‌లో రాణించలేకపోవడంతో తీవ్ర మనస్థా పానికి గురై ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేట్టారు.


మృతి చెందిన జయశ్రీ

## శ్రీఅశ్వర్ధనారాయణస్వామికి ప్రత్యేకపూజలు

పెద్దపప్పూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వర నారాయ ణస్వామి, శ్రీచక్రభీ మలింగేశ్వ రస్వామి ఆలయంలో ఆది వారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీఅశ్వ ర్ధనారాయణ స్వామిని అర్చకులు పంచామృతా భిషేకాలు నిర్వహిచి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరి ంచారు. అదేవిధంగా శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి అర్చకులు పంచామృ తాభిషే కాలు నిర్వహించి స్వామి వారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరిం చారు. భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు.


శ్రీఅశ్వర్ధనారాయణస్వామిని అలంకకరించిన దృశ్యం

## వివాహవేడులకు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సత్యసాయి, షాదీఖానా ఫంక్ షన్‌హాళ్లలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ము ఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేశారు. అదేవిధంగా మండలంలోని అయ్యావారిపల్లి గ్రామం లో నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.


వరునికి గిఫ్ట్ అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

## వివాహవేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్‌వి ఫంక్షన్‌హాల్, మాంగళ్య ఫంక్షన్‌హాల్, జెడ్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు టెక్ కళాశాల నటరాజేశ్వ ర్‌రెడ్డి, పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

**CHANGE OF NAME**
I, **SHAIKH RIZWAN BASHA**, (old name) S/o. SHAIK ABDUL LATHEEF, D.No. 17-203, Buruju Street, Main Bazar, Dharmavaram, Sri Sathya Sai Dist. A.P. State - 515 671, have changed my name to **SHAIK RIZWAN BASHA** for all future purposes.

# రాప్తాడు నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు తెచ్చిన ఘనత టిడిపిదే..

## - 2014-19 తర్వాత మళ్లీ చెరువులకు జలకళ వస్తోంది - కుంటిమద్ది చెరువులో గంగపూజ నిర్వహించిన ఎమ్మెల్యే పరిటాల సునీత - భారీ వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం




జూనియర్ పరిటాల రవీంద్రతో కలిసి గంగపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇక ఎప్పుడూ తన ప్రాంతానికి నీరు రావన్న చోట కూడా చెరువులు నింపామని ఆమె గుర్తు చేశారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటి మద్ది చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా నీరు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెరువు మరవ పారుతున్న నేపథ్య ంలో ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామస్తులు, స్థానిక టిడిపి నాయకులతో కలసి కృష్ణా జలాలకు గంగపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూని యర్ పరిటాల రవీంద్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన మనవడితో కలిసి కుంటి మద్దిచెరువు మరువ వద్ద గంగపూజ నిర్వహిం చి, చీర-సారెను గంగమ్మకు సమర్పించారు.

ఈ సందర్భంగా పరిటాల సునీ త మాట్లా డుతూ.. 2014 నుంచి 19 వరకు రాప్తాడు నియోజకవర్గంలో అనేక చెరువులకు నీరు తీసుకొచ్చా మన్నారు. హంద్రీనీవా నీటితో చెరువులకు నీరందించిన ఘనత తెలు గుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. కుంటిమద్ది చెరువు మరువ పారుతుండడంతో ఇక్కడ గ్రామస్తులు సంతోషానికి అవధుల్లేకుండా పోయా యన్నారు. మంగళ వారం చెరువు నిండిన నేపథ్యంలో ఆనవాయితీ ప్రకారం దేవర కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు చెప్పడం సంతోషం కలిగించిందన్నారు. మరోవైపు గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయన్నారు. వేరు శనగ, కంది, టమోట, బొప్పాయి, వంటి పంటలకు అపార నష్టం వాటిల్లి ంద న్నారు. భాధిత రైతులకు వెంటనే పరిహారం అందించే విధంగా తమ ప్రభుత్వం చొరవ తీసు కుంటుందన్నారు. ఇప్పటికే వ్యవ సాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును తమ నియోజకవర్గానికి రావాలని, పంటలు పరిశీ లించా లని విజ్ఞప్తి చేశామని, ఆయన కూడా సాను కూలంగా స్పందిం చారన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, ఖచ్చితంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామన్నారు.

# సమస్యల పరిష్కారానికే పల్లె పండుగ - మంత్రి సత్యకుమార్‌యాదవ్



పల్లె పండుగ కార్యక్రమంలో మాట్లాడు తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్



భూమిపూజ చేస్తున్న మంత్రి

ముదిగుబ్బ, అక్టోబర్ 20 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే పల్లె పండుగా కార్యక్రమాన్ని చేపటినట్లు మంత్రి సత్య కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ముదిగుబ్బలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సత్యకుమార్‌యాదవ్, టిడిపి ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన ధర్మవరం ఇన్‌నార్జ్ చిలకం మధు సూద న్‌రెడ్డిలకు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. స్థానిక కస్తూరి బాయికా లనీ మెయిన్‌రోడ్డులో బిజెపి పార్టీ కార్యాలయాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం స్థానిక టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన పోయి తెలు గుపండుగలతో పాటు నాలుగు నెలల క్రితమే పల్లె పండుగ వచ్చిందన్నారు.

ఈ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించడమే ప్రథమ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను మంత్రికి అందచే శారు. అనంతరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం లో గడిచిన ఐదేళ్లలో రౌడీలే రాజ్యమేలారని ఈ రౌడీల రాజ్యంలో ఎంతో మంది తమ ఆస్తులను నష్టపోయారన్నారు. జనసేన ఇన్‌చార్జ్ మధుసూ దన్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలన కేవలం వారి స్వార్థం కోసమే వారి ఆస్తులను కూడబెట్టుకునేందుకు వైసిపి నాయ కులు పనిచేశారే తప్పా వారి వల్ల ప్రజలకు ఒరిగిం దేమిలేదన్నారు. వైసిపి పాలన మొత్తం కుట్రలు, కుతంత్రాలు, కబ్జాలకే పరిమితమైందని ప్రజలకు ఎటువంటి సుపరిపాలన అందించలేదన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మంత్రి సత్యకుమార్‌యాదవ్ పలు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి బికె పార్థసారధి, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, సందిరెడ్డి శ్రీనివాసులు, ముదిగుబ్బ ఎంపిపి గొడ్డుమర్రి ఆదినా రాయణయాదవ్, టిడిపి మండల కన్వీనర్ అన్నమనేని ప్రభాకర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మనోహర్, టిడిపి సీనియర్ నాయకులు రమేష్ బాబు, బిజెపి మండల కన్వీనర్ సోముల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల మరువకొమ్మవద్ద బ్రిడ్జి నిర్మించండి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



నారా చంద్రబాబు నాయుడుకి నియోజకవర్గ సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 20 ప్రభాతవార్త

అధిక వర్షపాతం నమోదైనప్పుడు శింగనమల మరువకొమ్మవద్ద చెరువు నిండి వరద నీరు నెలల కొద్ది పారడంతో రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడుకి తెలిపారు. మంగళగిరిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని యల్లనూరు, పుట్లూరు, నార్పల, గార్లదిన్నె మండలాల్లో దాదాపు 39 వేల ఎకరాల్లో చీనీ పంటను సాగు చేస్తు న్నారని, వాటికి సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్‌ను యువ గళం పాద యాత్రలో 800 కిలో మీటర్ల మైలు రాయి ఆవిష్కరణ సం దర్భంగా మంత్రి నారా లోకేష్ మర్తాడు గ్రామ ంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, అలాగే మరువ కొమ్మ బ్రిడ్జి నిర్మాణానికి, మర్తా డు ప్రాసెసింగ్ యూనిట్ సహాయ సహకారాలు, నిధులు అందించాలని ఆమె ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుకి విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పంది ంచినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు.

# సాయిసన్నిధిలో వైభవంగా అవతారప్రకటన దినోత్సవ వేడుకలు.

## - అట్టహాసంగా నిర్వహించిన సాయిపూర్వ విద్యార్థులు.



మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా వస్తున్న దృశ్యం



బ్రాస్‌బ్యాండ్ ను ఆలపిస్తున్న సాయి విద్యార్థులు

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 20 ప్రభాతవార్త

సత్యసాయి బాబా అవతార ప్రకటన దినోత్స వ వేడుకలను సాయికుల్వంత్ సభా మండపంలో సాయి పూర్వ విద్యార్థులు 'సాయి మాత మా బాట' పేరిట అద్భుతమైన ప్రదర్శనను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజుర్ మందిరం నుండీ సాయి విద్యార్థులు వేదమంత్రాలతో, మంగళవాయి ద్యాల మధ్య సాంప్రదాయ కవాతు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆకర్షనీయమైన బ్యాండ్ ప్రదర్శనను, గాన కుసుమాలను సాయి చరణాల చెంత అర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు భారతీ, విశాఖ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సాయి భక్తులకు ప్రత్యేకమైన రోజు అన్నారు. 84 సంవత్స రాల క్రితం 1940 అక్టోబర్ 20 న సత్యసాయి మానవాళికి తన అవతార ప్రాశస్త్యాన్ని గురించి తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సాయి పూర్వవి ద్యార్థులతో పాటు వందలాది మంది సాయిభక్తులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసిన రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం నాయకులు

## - వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణ కోసం వినతిపత్రం అందజేత



మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం అంజదేస్తున్న సంఘం నేతలు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణ కోసం మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామంలో ఆదివారం పల్లె పండుగ కార్యక్రమం కోసం విచ్చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి బో య సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెడిపోతుల కేశవ, అనంతపురంజిల్లా అధ్యక్షులు బోయ మాధవయ్య టౌన్ ప్రధాన కార్యదర్శి కె.ముత్యాలు, ధర్మ వరం అడ్వకేట్ మల్లికార్జున, రాప్తాడు యూత్ వింగ్ అధ్యక్షులు కొండపల్లి మోహన్, బండ మీదపల్లి నాగరాజు, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శివయ్య తదితర వాల్మీకి నాయకులు, వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకు మార్ మాట్లాడుతూ .. వాల్మీకి బోయల స్థితి గతుల గురించి తనకు పూర్తి అవగాహన ఉందని తప్ప కుండా ఎస్టీ రిజర్వే షన్ కోసం తప్ప కుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి వాల్మీకులను ఎస్టీ ల్లో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ పల్లె పండుగ కార్యక్ర మంలో మంత్రి సత్యకు మార్ తోపాటు జిల్లా బిజెపి ఉపాధ్య క్షుడు గొట్లూరు చంద్ర వాల్మీకి తదితర టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టిన మంత్రి సత్యకుమార్ యాదవ్

## - గొట్లూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు



మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్



మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్



అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో పల్లె పంగుడ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. పల్లె పండుగ వాతావరణంలో మన గొట్లూరు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టం ఎంతో ముఖ్య మైంది. కులం, మతం, వర్గం సంబంధం లేకుండా, మా గ్రామానికి దాదాపు 98 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని తెలియ జేస్తున్నానన్నారు. మన గ్రామాన్ని మళ్లీ అభివృద్ధి చెందిన గ్రామంగా మార్చడం, అలాగే ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా నిర్మించుకోవడం కోసం ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం తోనే సాధ్యమం అవుతాయని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అందరూ ప్రజలను సంఘటితంగా పని చేయవని, అందరి కలిసి ముందుకు సాగాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పౌరులందరూ కూడి అభివృద్ధి ప్రణాళికలపై చర్చించడానికి, గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి సన్నద్ధమయ్యారు.

# మూడు నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ



నూతన బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ తదితరులు



నూతన బస్సులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

రాయదుర్గం ఆర్టీసి డిపోకు మంజూరైన మూడు నూతన బస్సులను స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదివారం సాయంకాలం ఐదుగంటల సమ యంలో ప్రారంభించారు. స్థానిక ఆర్టీసి డిపో వద్ద నూతన బస్సులకు పూజలు నిర్వహించి రిబ్బన్ కట్‌చేసి ప్రారంబించారు. ఇటీవలే రెండు అద్దెబస్సులను ప్రారంబి ంచగా రెండు లగ్జరీ బస్సు, ఒక ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారం భమైయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయదుర్గం డిపోకు ఇప్పటికి ఆరు కొత్త బస్సులు రావడం జరిగిం దని, ఈ ప్రాంతం నుండి ప్రయాణికులకు ఆర్టీసి సేవలు విస్తృతం చేయడంలో భాగంగా ఈ కొత్త బస్సులను ఇక్కడికి తీసుకువచ్చి ప్రయాణి కుల సేవలకు వినియోగిస్తున్నామన్నారు. ఆదివారం ప్రారంభమైన రెండు సూపర్ లగ్జరీ బస్సులు రాయదుర్గం నుండి హైదరాబాద్‌కు వెళ్లతాయని, ఎక్స్‌ప్రెస్ సర్వీస్సు బస్సు రాయదుర్గం-శ్రీశైలం మధ్య తిరుగుతుందని, సు దూర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారికి సౌకర్యవంతంగా ఉండే విధంగా సీట్లు, బస్సులు ఉన్నాయన్నారు. వాతావరణ కాలుష్యరహిత బస్సులను ఏర్పాటు చేశారన్నారు. కావున ఆర్టీసి సేవలను ప్రయాణికులు సద్విని యో గం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసి ప్రజలదని, ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేసి ఆర్టీసిని కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేష్, తెదేపా పట్టణాద్యక్షుడు రాజు, గార్మెంట్ అధ్యక్షులు టంకశాల హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, భారతి, సంపత్‌కుమారీ, తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎన్ఎంయూ నాయకులు తిప్పేస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఏ కూటమితోనే అభివృద్ధి వైపు గ్రామాలు



గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్



మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

తాడిమర్రి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఆదివారం తాడిమర్రి మండలం ఏకపాదంపల్లి గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలపాటు గ్రామాల అభివృద్ధి గురించి జగన్ ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడి అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామ వికాసం నుంచి దాదాపు 2వేల కోట్ల రూపాయలు కేటాయించి ఆయా గ్రామ పంచాయితీ అకౌంట్లకు వేయడంతో ప్రతి సర్పంచు గ్రామంలో చేపట్టిన పనుల గురించి ప్రజలతో చర్చించి వాటిని చేపడుతు న్నారని ఆయన వివరించారు. పల్లె పండుగ పవన్ కళ్యాణ్ మదిలో వెలిసిన ఆలోచన, ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం సూచనల మేరకు 1450 కోట్లు కేటాయించి పంచాయితీ ఖాతాలకు నిధులను పంపించడం జరిగిం దన్నారు. ఇలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించడంతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయ న్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు, తాగునీటి సమస్య వీధి దీపాల ఏర్పాటు మురికి కాలువలు, నీటి కుంట నిర్మాణాలు చేపడుతుండటం హర్షనీయమన్నారు. పంచాయితీల అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నారని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొ న్నారు. ధర్మవరం జనసేన రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి మాట్లా డుతూ.. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి ఉపాధి హామీ పనుల ద్వారా నెరవేర్చు కోవాలని కోరారు. ఈ కార్యక్ర మానికి పాల్గొనడానికి వచ్చిన ముగ్గు నాయ కులకు గ్రామ ప్రజలు, టిడిపి ఇన్‌చార్జ్ కూచిరాము ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మేళ తాళాలతో, డప్పుల వాయిద్యాలతో వారిపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా నాయకులు పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టారు. మండలంలో 75 సిసి రోడ్ల నిర్మాణానికి 45 గోకుళం షెడ్ల నిర్మాణానికి, 210 ఫారం పాండ్ల నిర్మాణానికి, 100 మంది రైతులకు పండ్ల తోటల పెంపకానికి, 37 పంట కాలువల నిర్మాణానికి, నిధులు కేటాయించడం జరిగిందని, మండలంలో మొత్తం 467 పనులకు 12 కోట్ల రూపాయలు విడుదల చేశామ న్నారు. అలాగే మండలంలో 54 జలజీ వన్ మిషన్ పనులకు 890 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్ర మంలో ఎండిఓ రంగారావు, కమతం కాటమయ్య, తాడిమర్రి మల్లికా ర్జున, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్య క్షులు ముంటిమడుగు హర్ష, బిజెపి నాయకులు గంగలకుంట గోపాల్‌రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు పోతులయ్య, గణేష్, మాజీ ఎంపి టిసి లక్ష్మినారా యణ, మాజీ మండల కన్వీనర్ ధనుంజయ నాయుడు, కొనెదెల రాజశేఖర్, సాయి, పక్కీరారెడ్డి, నిడిగల్లు సర్పంచు భూషణ్, ముసుగు శ్రీనివాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాడిమర్రి ఎస్ఐ నాగస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# రామాపురం వద్ద కాల్పుల కలకలం

## - రెండు ముఠాల మధ్య ఎయిర్ గన్స్‌తో కాల్పులు.. - పోలీసులకు సవాల్‌గా మారిన కాల్పుల కలకలం..!



స్థానికుల వద్ద నుంచి వివరాలను తెలుసుకుంటున్న పోలీసులు





సంఘటనా స్థలాలను పరిశీలిస్తున్న పోలీసులు

( మొదటి పేజీ తరువాయి ) వెళ్లి వాటి విలువ ఎంత అని ఆరాతీశారు. ఆ తర్వాత బస్టాండ్‌లో వారు కూర్చుని ఉండగా రెండు కార్లలో సఫారీ డ్రెస్‌లో ఉన్న వ్యక్తులు అక్కడికి చేరుకున్నారు. బస్టాప్ వద్ద ఉన్న ద్విచక్ర వాహనదారుల వద్దకు రాగానే కారులో వచ్చిన వారిని చూసి ద్విచక్ర వాహన ంలో వచ్చిన వారు నెత్తివా రంపల్లి వైపు ద్విచ క్రవాహనంలో పారి పోయారు. వీరిలో ఒక వ్యక్తి పొలాల వైపు పరు గులు తీశారు. అయితే సఫా రీ డ్రెస్‌లో ఉన్న వారిని చూసి పరు గులు తీస్తుంగా వారు ఎయిర్ గన్స్ బయటకు తీసి పారిపోకండి కాల్చు తామంటూ కాల్పులు జరిపారు. ద్విచక్ర వాహ నంలో వేగంగా వెళ్లేవారు ఒక మూట లాంటిది నెట్టెవారంపల్లి రోడ్డులో పడేసి వేగంగా వెళ్లిపోయారు. సఫారీ డ్రెస్‌లో ఉన్నవారు ఆ మూట తీసుకొని కారులో వేసుకొని ఒక కారు బత్తలపల్లి వైపు మరోకారు కదిరి వైపు వెళ్లాయి. పొలాల్లో పరుగులు తీసిన వ్యక్తి వెంబడి మరో ఇద్దరు పట్టుకునేందుకు వెళ్లారు. కొద్ది దూరం వెళ్లాక పొలాల్లో పరుగులు తీసిన వ్యక్తి రాళ్లను విసరడంతో పట్టుకునేందుకు వెళ్లినవారు వెనక్కి వచ్చేశారు. కదిరి వైపు వెళ్లిన కారు మళ్లీ రామాపురం బస్టాండ్ వద్దకు వచ్చి వారిని ఎక్కించుకుని వెళ్లారు. స్థానిక పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ సోమశేఖర్ సిబ్బందితో గ్రామానికి వచ్చి పరిశీలించి గ్రామస్తుల ద్వారా జరిగిన సంఘటనకు సంబ ంధించి వివరాలు తెలుసుకొని ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులకు సమాచారం అందించారు. దీంతో డిఎస్పీ రామాపురం గ్రామానికి చేరుకుని అక్కడున్న ప్రత్యక్ష సాక్షులైన బేకరీ నిర్వాహకులు, హోటల్ యాజమానులు, దుకాణా దారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించి పరిశీలించారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ధర్మవరం వన్‌టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, రామగిరి సీఐ శ్రీధర్‌తోపాటు బత్తలపల్లి తాడిమర్రి ఎస్ఐలతో కాల్పులు జరిపిన వారు పోలీసులా.. లేదా దొంగల అన్నదానిపై గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసు జాగిలం రామాపురం బస్టాండ్ నుంచి పొలాల్లోకి వెళ్లి తిరిగి వెనక్కు వచ్చేశా యి. డిఎస్పి టోల్ ప్లాజా వద్దకు వచ్చి ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు వెళ్లిన వాహనాలను సిసి ఫుటేజ్‌లో పరిశీలించారు. అందులో అనుమానం వచ్చిన కారు నెంబర్లను తీసుకొని విచారణ చేపట్టారు. ద్విచక్ర వాహనంలో వచ్చిన గ్యాంగ్ రాయచోటికి చెందిన వారు కాగా.. కారులో వచ్చిన గ్యాంగ్ తెలంగాణకు చెందిన వారని సమాచారం తెలుస్తోంది. అయితే ఈ రెండు గ్యాంగ్‌ల మధ్య నకిలీ బంగారం పంపకాల్లో లేదా డబ్బులు పంపకాల్లో తేడాలు వచ్చి ఈ విధంగా కాల్పులు జరుపుకున్నారా.. లేదా రాయచోటి ముఠా తెలంగాణ ముఠాను మోసం చేసేందుకు పిలిపించడంతో ఈ కాల్పులు జరిగాయా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు టోల్‌గేట్ వద్ద ఉన్న సిసి కెమెరాలు పరిశీలించి తెలంగాణకు చెందిన అనుమానితుల నెంబర్లను తీసుకొని ఆ నెంబర్లు ఆధారంగా ఇద్దరినీ ఇప్పటికే అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అర్థరాత్రి వరకు గాలింపు చర్యలు నిర్వహిస్తూనే ఉన్నారు. వాస్తవ విషయాలు ఏంటనేది పోలీసులు విచారణలో బయటపడాల్సి ఉంది.

# అభివృద్ధి పనులకు అడ్డువస్తే చూస్తు ఊరుకునే ప్రసక్తే లేదు.

## ఎవరు ఉంటే అభివృద్ధి జరుగుతుందో వైసిపి నాయకులు ఆలోచించుకోవాలి

## ఆలమూరు పల్లె పండుగ వారోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



అభివృద్ధి పనులకు శ్రీకారం చూట్టీన ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అడ్డువస్తే చూస్తు ఊరుకునే ప్రసక్తే లేదని అదే విధంగా ఎవరు అధికారంలో ఉంటే అభివృద్ధి జరుగుతుందో వైసిపి నాయకులు ఆలోచించుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. ఆదివారం అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామంలో అధికారులు పల్లె పండుగ వారోత్స వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత హజరూ కావడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళాలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. రూ.20లక్షలతో సిసి రోడ్డు, రూ.2 లక్షలతో రచ్చ కట్ట నిర్మాణానికి అధికారులు, నాయకులతో కలసి అభి వృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి హయాంలో జానెడు రోడ్డు కూడా వేయకపోయినా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాటలు మాత్రం కోటలు దాటేవన్నారు. టిడిపి అధికారం లోకి వచ్చిన వందరోజుల్లోనే ఆలమూరు గ్రామంలో రూ.20 లక్షలతో సిసి రోడ్డు వేయిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి పనులు ఆరంభం మాత్రమేన్నారు. రానున్న రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయన్నారు. గ్రామస్తులు వారి సమస్యలు తెలిపిన ప్రతి సమ స్యను పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న పేద ప్రజలకు ఫింఛన్లు ఇవ్వకుండా ధనికులుకే ఫింఛన్లు వచ్చాయ న్నారు. ఇలాంటీ అనర్హులను కచ్చితంగా ఏరి వేసి అర్హులందరికీ ఫించన్లు ఇస్తామన్నారు. మండలంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వడమే కాకుండా నాలుగు లక్షలతో ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. వైసిపి హయాంలో అభివృద్ధి జరిగిందా లేక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన నాలుగు నెలల్లో అభివృద్ధి జరుగుతుందో వైసిపి నాయకులే ఆలోచించుకోవాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

01ATP20F_01ATP20F.qxd 20-10-2024 PM 11:20 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 21 అక్టోబర్ 2024 పేజీలు : 04


# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సవిత



గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం మంత్రి సవిత

**పెనుకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ కూటమి లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. ఆదివారం మండలంలోని రాంపురం పంచాయితీ మరువపల్లి గ్రామంలో రూ.86లక్షల నిధులతో, పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన తదనంతరం జరిగిన సభలో సవితమ్మ మాట్లాడారు. చంద్రబాబునాయుడు పాలనతో పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొదటి దఫా పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. త్వరలోనే రెండవ దఫా నిధులను కేటాయించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజులోన్ల రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి భారత దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగానే సంక్రాంతికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, జనవరి నెలలో తల్లికి వందనం, మార్చి నెలలో అన్నదాత సుఖీభవ వంటి పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేక అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామ పంచాయితీలలో సర్పంచులకు అధికారం లేకుండా చేయడమే కాకుండా కుంటుపడిన అభివృద్ధికి వారిని బాధ్యులను చేసిందని, మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామనికి సర్పంచ్లకు పూర్తిగా అధికారమిచ్చి సర్పంచుల గౌరవం ఇచ్చిందన్నారు. కేంనరద ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా నిధులు కేటాయించి జీవం పోషిందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు మంత్రి భర్త వెంకటేశ్వరరావు, రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, మావటూరు మాజీ సర్పంచ్ గోపాల్ పాల్గొన్నారు.

# రాజకీయాలను అడ్డం పెట్టుకుని బెదిరిస్తే.. తాట తీస్తా..



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

- మంచి చేస్తే.. సహకరిస్తాం.. చెడును ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నాం..
- పల్లె పండుగ-పంచాయితీ వారోత్సవాలలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

రాజకీయాలను అడ్డం పెట్టుకుని బెదిరించి భయపెడితే తాట తీస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ గాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ ఆచేపట్టిన పల్లె పండుగ-పంచాయితీ వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం రూరల్ మండల పరిధిలోని పట్నం గ్రామ పంచాయితీలో ఎమ్మెల్యే కందికుంట పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్నం గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు తమకు రేషన్‌కార్డు లేదని మొరపెట్టుకోవడంతో వృదుర్ఆలి కుమారునిపై ఎమ్మెల్యే కందికుంట ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. బాధ్యతగా తల్లిని చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని రేషన్‌కార్డు ఎందుకు మంజూరు కాలేదో.. ప్రశ్నించారు. అధికారులకు దరఖాస్తు పెట్టుకోవానలి వెంటనే రేషన్‌కార్డును మంజూరు చేస్తామని, హామీ ఇస్తూ అక్కడి ను ంచి పాదయాత్రగా ముందుకు సాగుతూ.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచానికే పరిమితమైన వృద్ధురాలిని పరామర్శించి అన్ని విధ్ధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని పక్కనున్న ఎంపిడిఓ పోలప్పను ఆదేశించారు. అనంతరం గ్రామంలో 30 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలలో రాజకీయ కక్షలు పెంచుకుని ప్రజలకు ఇబ్బందుకలు గురి చేస్తే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. మంచి చేస్తే సహకరిస్తానని, చెడును ప్రోత్స హిస్తే ఎంతటి వారైనా వదిలి పెట్టే పరిస్థితి లేదని హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఖజానాలో డబ్బులు లేనప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలను నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులో భాగంగా న ఇరుద్యోగులకు ఇచ్చిన మామీ మేరకు మెగ ఆడిఎస్సీపై తొలి సంతకం చేశామన్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని, ఆయన ఆధ్వర్యంలో ఆర ఇథక పరిస్థితి వచ్చిన్నమైందని, తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారన్నారు. ఇచ్చిన మ ఆటకు కట్టుబడి పెన్షన్లను ఎన్నికల ముందు మూడు నెలలు, అధికారం చేపట్టిన తర్వాత నాలుగు వేల రూపాయలతోపాటు మూడు నెలల పెంచిన వెయి య్ రూపాయలతో కలిపి రూ.7వేలు అందజేశామన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నామని తెలుపుతూ సంక్షోభం వస్తే ఆ సంక్షోభంలో అవకాశం ఎతుక్కునేటువంటి నాయకత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుది అన్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో పని చేస్తున్నామని, హర్షం వ్యక్తం చేశారు. పేదల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికి ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశ పెట్టారని, ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పట్నం గ్రామానికి 30 లక్షలతోపాటు అదనంగా మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృది దచేస్తామన్నారు. అనంతరం పట్నం గ్రామంలో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పోలప్ప, ఏపిడి రమేష్‌బాబు, మండల కన్వీనర్ చెన్నకేశవులు, గ్రామనాయకులు ప్రసాద్, సర్పంచు చలపతినాయక్, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పైన పటారం..లోన లొటారం..!

- శిథిలమవుతున్న ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయం
- గదుల పైకప్పు సిమెంటు పెచ్చులూడి పడుతున్న దైన్యం
- రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వమైనా స్పందిస్తుందో లేదో
- నూతన కార్యాలయంను నిర్మించాలంటున్న ప్రజాప్రతినిధులు




శిథిలమవుతున్న ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయం



పాత ఎంపీపీ గది మందు పైకప్పు పెచ్చులూడిన దృశ్యం



కార్యాలయంలోని ఫ్లోరింగ్‌ను పందికొక్కులు రంధ్రాలు పెట్టి మట్టిను తోడిన దృశ్యాలు

**ఉరవకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం శిథిలమవుతోంది. అందులోని అనేక గదుల పైకప్పు పూర్తిగా పాడై సిమెంటు పెచ్చులూడి పడుతున్నాయి. సమావేశం భవనంలో సైతం ఒకవైపు మొత్తం పైకప్పు పెచ్చులూడి పడగా మరమ్మతులు చేయించారు. అయితే ఎప్పుడు ఏ పెచ్చులూడి పడతాయో తెలియని పరిస్థితులు ఉండటంతో అందులో బిక్కుబిక్కుమంటూ సమావేశాలు నిర్వహించుకోవాల్సి వస్తోంది. 1966లో పంచాయతీ సమితి కార్యాలయంగా నిర్మించిన ఈ భవన సముదాయం సమితి వ్యవస్థ రద్దుతో మండల పరిషత్ కార్యాలయంగా మారినట్లు తెలుస్తోంది. కార్యాలయం నిర్మించి 57 సంవత్సరాలు కావస్తుండగా ఇదివరకే గదులకు అనేకమార్లు మైనర్ రిపేర్లు జరిగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కార్యాలయంలో పైకప్పు పెచ్చులూడి పడుతున్న రెండు మూడు గదులను వినియోగించుకోకుండా మూసివేయగా ఇలాగే వదిలేస్తే మిగిలిన గదుల పరిస్థితి కూడా వాటి తరహాలో మారుతుందని స్పష్టమవుతోంది. ఇప్పుడున్న భవనం స్థానంలో నూతన కార్యాలయం నిర్మించాలంటే కనీసం 4 నుంచి 5 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని తెలుస్తుండగా జిల్లా పరిషత్ మాత్రం కోటి రూపాయలులోపే భవన నిర్మాణాలకు మంజూరుకు ప్రతిపాదించినట్లు సమాచారం. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాడు-నేడు కింద పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులను ఆధునీకరించడానికి లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయం తెలిసిందే. అయితే శిదిజలమైన ప్రభుత్వ భవనాల పునః నిర్మించడానికి చొరవ తీసుకోలేదు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శిథిలమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయం నూతన కార్యాలయ భవనాల నిర్మాణానికి చొరవ చూపాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి

-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

-అనంతపురం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సమస్యలు వివరిస్తున్న ప్రజలు



వినతిపత్రం అందిస్తున్న మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

**ఉరవకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలను త్వరితగతిన పరిష ్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఆదివారం ఆయన జిల్లా కేంద్రం అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మడకశిర నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రికు వివరించి విన్నవించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ వివిధ సమస్యల పరిష్కారానికి మంత్రికు వినతిపత్రం అందించారు. ఉరవకొండ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కనగల గాంధీ హరిజన హాస్టల్ స్థల సమస్యలను పరిష్కరించాలని కమిటీ సభ్యులు మంత్రికు విన్నవించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలు వివిధ రకాల సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి పయ్యావుల కేశవ్ భరోసా ఇచ్చారు.

# రామాపురం వద్ద కాల్పుల కలకలం

- రెండు ముఠాల మధ్య ఎయిర్ గన్స్‌తో కాల్పులు.. - పోలీసులకు సవాల్‌గా మారిన కాల్పుల కలకలం..!



స్థానికుల వద్ద నుంచి వివరాలను అడిగి తెలుసుకుంటున్న పోలీసులు



సంఘటనా స్థలాలను పరిశీలిస్తున్న పోలీసులు

**ధర్మవరం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం రామాపురంలో ఆదివారం రాత్రి కాల్పులు కలకలం రేపాయి. దీంతో గ్రస్తులు ఒక్కసారి భయాందోళనకు గురయ్యారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాల్లో నలుగురు వ్యక్తులు రామాపురం బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. అనంతరం హోటల్‌లో టిఫిన్ తీసుకుని దగ్గరలో ఉన్న పొలాల్లో తిన్నారు. ఆ తర్వాత వారు బస్టాఫ్ వద్దకు వచ్చి అక్కడే ఉన్న చికెన్, మటన్ సెంటర్ల వద్దకు మిగతా 4లో...

# చుక్కలూరులో ఘోర రోడ్డు ప్రమాదం - ఇద్దరు మృతి





మృతి చెందిన వారిని తరలిస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని చుక్కలూరు గ్రామంలో ఆదివారం ఘోరరోడ్డు ప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చుక్కలూరు గ్రామ సమీపంలో తాడిపత్రి - గుత్తి ప్రధాన రహదారిపై ఆర్టీసి బస్సు, బైకు ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో మోటర్‌సైకిల్‌పై వెళుతున్న ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో యాడికి మండలానికి చెందిన చరణ్‌రాజ్ (30), లక్ష్మీరాం (8) మృతి చెందగా భార్య మనిషాకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తాడిపత్రిరూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి, ఎస్ఐ ధరణిబాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. తీవ్రంగా గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.






# ధనార్జన వీడి రైతు సమస్యలపై దృష్టి సారించండి

- నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి
- ప్రజా సమస్యలపై ప్రత్యక్షపోరుకు సిద్ధం అవుతాం
- అనంత వెంకటరామిరెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

జిల్లాలోని రైతాంగ సమస్యలపై ఓట్లు వేసిన ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కూటమి ప్రజా ప్రతినిధులు స్వలాభాల కోసమే దృష్టి సారిస్తున్నారని, ఇప్పటికైనా ధనార్జనను వీడి సమస్యలపై దృష్టి సారించాలని వైసీపీ జిల్లా అద్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని అయితే నేడు దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ రైతులు అన్ని విధ్ధాలా నష్టపోయి బాధపడుతుండటం దురదృష్టకరమన్నారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతంలో అనంతపురం జిల్లా కరువు ప్రాంతంగా నిలిచిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాకు హంద్రీనీవా ద్వారా తుంగభద్ర ద్వారా రావాల్సిన నీటిని అందించి మిగతా 3లో...




## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

రామాయణ రచయిత వాల్మీకి జయంతి వారోత్సవాల్లో భాగంగా దాసేగౌడనపల్లితోపాటు ఇరిగేపల్లి గ్రామంలో వాల్మీకిజయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వాల్మీకి విగ్రహాలను రంగురంగు పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. వాల్మీకి విగ్రహం చుట్టూ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. వాల్మీకి రామాయణాన్ని రచించి ప్రపంచానికి ఆదర్శ ప్రాయంగా ఉన్నారని వాల్మీకి అడుగు జాడల్లో యువత నడవాల్సిన అవసరం ఉందన్నారు. వాల్మీకి పేరు రత్నాకర్ అని వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకోవడం సంతోష దాయకమన్నారు. వాల్మీకి రామాయణం నేటికీ ఆదర్శమన్నారు. ప్రభు భక్తికి రామభక్తికి నిదర్శనం వాల్మీకి అని వారు అంచలంచలుగా ఎదిగిన విధానాన్ని వివరించారు. కొన్ని ఏళ్లనాటి వాల్మీకి రామాయణాన్ని నేటికీ అనుసరిస్తున్నారంటే అది వాల్మీకి గొప్పతనం అని వాల్మీకి రామాయణం ఉన్నంత వరకు ఈ ప్రపంచ ప్రజలకు అది ఆదర్శ ప్రాయంగా ఉంటుందని వారి అడుగు జాడల్లో రామాయణం అనుసరించి జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మల్లిక, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి జయరామ్, మండల టిడిపి నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర సివిల్‌సప్లై డైరెక్టర్‌ను కలిసిన టిడిపి నాయకులు



రాష్ట్ర టిడిపి నేతను సన్మానిస్తున్న అజంతుల్లా

**గోరంట్ల, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ఎస్ఎం పర్వీన్‌తాజ్‌ను బి.కొత్తకోట గ్రామంలోని ఆమె స్వగృహంలో ఆదివారం గోరంట్ల మండల మైనార్టీ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి ఎఫ్‌పిషాప్ డీలర్ షేక్‌అజంతుల్లా, మండల మైనార్టీ నాయకులు డిపి సలీంబాష, మహబూబ్‌ఖాన్, ఏటిఎస్ చాంద్‌బాష, సమీవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డును బాగు చేయండి



రోడ్డు అద్వానంగా ఉన్న దృశ్యం

**అగళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హనుమనపలి -ఆర్‌జి.పల్లి వయా నర్సేగౌడనపల్లి మీదుగా ఉన్న రోడ్డు చాలా అధ్వానంగా ఉంది. వర్షం వస్తే ఆ రోడ్డుపై ప్రయాణం బహుకష్టంగా మారుతుంది. హనుమనపల్లి నుంచి ఆర్‌జి పల్లి ఉన్నత పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే హనుమనపల్లి చెరువుపై ఉన్న రోడ్డు బురదమయంగా మారడంతో సైకిళ్లలో కూడా విద్యార్థులు పాఠశాలకు రాలేని పరిస్థితి. చాలా కాలంగా ఈ రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షం వస్తే ఆ రోడ్డు బురదమయంగా మారుతుంది. విద్యార్థులతోపాటు ఇతరాత్ర రోగులు వైద్యం కోసం రావాలంటే చాలా కష్ట తరంగా ఉంటుంది. సామాన్యులు మండల కేంద్రానికి వచ్చి ఎరువులు, మందులు నిత్యావసర వస్తువులను కొనడానికి ఈ రోడ్డుపై ప్రయాణం బహుకష్టంగా ఉందని గ్రామస్తులతోపాటు విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని బురదమయమైన రోడ్డును బాగు చేయాలని గ్రామస్తులు, విద్యార్థులు కోరుతున్నారు.

## అబ్దుల్‌కలాం అవార్డు లక్ష్మీపతి సొంతం




అవార్డు అందుకుంటున్న లక్ష్మీపతి

**గోరంట్ల, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఎం.లక్ష్మీపతికి ప్రతిష్టాత్మక డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం నేషనల్ ప్రతిభ అవార్డు వరించింది. ఆయన విద్యారంగంలో చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును సదరన్ ప్రైవేటు లెక్చరర్స్, టీచర్ అసోసియేషన్ ఎస్‌పిఎల్‌టిఒ గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన ప్రత్యేక సభలో ఆదివారం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగయ్య, ఎంఎల్‌సి లక్ష్మణరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు లక్ష్మీపతికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

**కనగానపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

నేడు సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల సర్వ సభ్య సమావేశం నిరన్వహించనున్నట్లు ఎంపిడిఓ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు హాజరవుతారని అలాగే మండల స్థాయి అధికారులు ఈ సమావేశ్శానికి తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలిపారు.

## రైల్వే రోడ్డు విస్తరణలో

-ఇష్టారాజ్యంగా భవనాలు కూల్చిన అధికారులు



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న జెఇ వెంకటస్వామి

**హిందూపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



70 అడుగుల కన్నా ఎక్కువ కూల్చి వేసిన దృశ్యం

స్థానిక రైల్వే రోడ్డు విస్తరణ పనుల్లో మున్సిపల్ అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార సముదాయాలను కూల్చివేస్తుండడంతో దుకాణదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా రైల్వే రోడ్డు విస్తరణ పనులు పెండింగ్‌లో వుండగా గతంలో మున్సిపల్ కమీషనర్‌గా పనిచేసిన వెంకటేశ్వరరావు చొరవ తీసుకుని రోడ్డుకు ఇరువైపులా వున్న దుకాణదారులతో చర్చించి దాదాపు 90 శాతం పనులను పూర్తి చేశారు. ఆయన బదిలీ అనంతరం పనులు పెండింగ్ పడిపోయాయి. తాజాగా రెండు, మూడు రోజుల నుండి పెండింగ్‌లో వున్న భవనాల కూల్చివేత పనులు పునఃప్రారంభమయ్యాయి. మాస్టర్‌ప్లాన్ అమలులో భాగంగా 80 అడుగులకు బదులు 70 అడుగులకు గుర్తించి గత మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడంతో మున్సిపల్ డిఎంఏ కార్యాలయం కూడా ఒకే చెప్పింది. కాగా రోడ్డు విస్తరణకు 70 అడుగుల కంటే అధికంగా షాపులను పడగొట్టడంతో వ్యాపారస్తులు షాక్ తిన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఇదే ప్రాంతంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. టిడిపి సీనియర్ నేత జెఇ వెంకటస్వామి ఆధ్వర్యంలో వ్యాపారస్తులు మీడియాతో మాట్లాడారు. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బాలకృష్ణకు చెడ్డపేరు తెచ్చేలా అధికారులు పనిచేస్తున్నారని వెంకటస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు తీవ్రంగా నష్టం కలిగిస్తూ భవనాలను పడుగొడుతున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. 70 అడుగులకు మార్కింగ్ ఇచ్చినప్పటికీ అంతకంటే ఎక్కువ భవనాలను మున్సిపల్ అధికారులు కూల్చివేసిన దృశ్యాలను విలేకరులకు బాధితులు చూపించారు. అంతేకాకుండా తొలుత పరిహారం ఇచ్చి ఆ తరువాతే నిబంధనల ప్రకారం భవనాలను పడగొట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ సర్కిల్‌లో 100 అడుగుల మేర రోడ్డు విస్తరణ చేయాలని తీసుకున్న నిర్ణయం సమీక్షించి 96 అడుగులకు తగ్గించాలని మరికొందరు వ్యాపారులు అధికారులను కోరారు. ఈ సమావేశంలో నాయకులు సర్ఫోజి, కౌన్సిలర్ రోషన్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

**కమీషనర్ వివరణ :** రోడ్డు విస్తరణలో నిబంధనలకు విరుద్ధంగా భవనాలను అధికంగా మున్సిపల్ సిబ్బంది పడగొడుతున్న విషయంపై మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు స్పందిస్తూ 70 అడుగుల కన్నా ఎక్కువగా కూల్చివేయకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణదారులు ఎవరూ ఆందోళన చెందవద్దని తగిన సమయంలో వారికి రావాల్సిన పరిహారం ప్రభుత్వం నుండి వస్తుందన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న టిడిపి నాయకులు



నిశ్చితార్థానిక హాజరైన టిడిపి నాయకులు

**అమరాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని గౌడకుంట గ్రామంలో ఆదివారం జరిగిన తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ రైతు కార్యదర్శి ఉగ్రనరసింహ సోదరుని వివాహనిశ్చితార్థ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర టిడిపి రైతు అధికారప్రతినిధి కెఎన్‌పల్లి సురేష్, ఒక్కలిగ రాష్ట్ర సాధికారిక చైర్మన్ పాండురంగప్ప, జిల్లా ఒక్కలిగ సాధికారిక అధ్యక్షుడు బిఎల్‌ఆర్ వీరక్యాతరాయప్ప, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బంగారుపాళెం తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి లింగరాజు, నిరంజన్, శ్రీనివాస్, తదితరులు వేర్వేరుగా పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



జ్యోతులను తీసుకెళుతున్న దృశ్యం

**లేపాక్షి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

మండలంలోని సిరివరం గ్రామంలో ఆదివారం వాల్మీకి సోదరులు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి పాలాభిషేకం చేసి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి అనంతరం మహిళలు తమ ఇళ్ల నుండి ప్రత్యేకంగా అలంకరించిన జ్యోతులను గ్రామ వీధుల గుండా ఊరుగింపుగా తీసుకొచ్చారు. అనంతరం వాల్మీకి విగ్రహం వద్ద జ్యోతులను వుంచారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బేవనహళ్లి ఆనంద్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రాష్ట్రంలో వాల్మీకులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత స్థాయి వరకు చదివించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నేత్రావతి, వాల్మీకి సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి రైతు మృతి



◄ మృతి చెందిన లక్ష్మయ్య

**హిందూపురం టౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

స్థానిక మున్సిపల్ పరిధిలోని పోచంపల్లి గ్రామ పొలాల్లో ఆదివారం సాయంత్రం పిడుగు పడి రైతు లక్ష్మయ్య (65) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పాడి ఆవును మేపేందుకు పొలాల్లోకి తీసుకెళ్లి వస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో సమీపంలోని వేపచెట్టు కిందకు వెళ్లాడు. కొద్దిసేపటికి చెట్టుపై పిడుగు పడడంతో లక్ష్మయ్యతో పాటు ఆవు కూడా మృత్యువాతపడింది.

## పేద ప్రజలకు కంటి వెలుగు ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం



ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

పేద ప్రజలకు కంటి వెలుగను ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యమని అధ్యక్షులు బి.జయసింహ, కార్యదర్శి డి.నాగభూషణ, కోశాధికారి వై.సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ముఖ్య అతిథిగా రోటరీ సత్యసాయి జోన్ అసిస్టెంట్ గవర్నర్ ప్రభాకర్ విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అంతత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు పివి.రమణారెడ్డి, కీర్తి శేషులు అనసూయమ్మ జ్ఞాపకార్థం కుమారులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సుస్మాలు వ్యవహరించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాతలను సన్మానించారు. కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా రోగులకు తెలపడం జరిగిందని క్యాంపు చైర్మన్‌గా శ్రీనివాసులరెడ్డి వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సభ్యులు సత్రశాల ప్రసన్నకుమార్, సోమగాళ్ల వెంకటేషులు, రమేష్‌బాబు, కృష్ణమూర్తి, మనోహర్, గుప్తా, శివయ్య, రామకృష్ణ, కొండయ్య, బివి.వెంకటచలం తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో

## ఐఏఎస్ ఫ్రీ కోచింగ్ పరీక్ష నిర్వహణ




హాజరైన అభ్యర్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మియ్య ఐఏఎస్ అకాడమీ వారి సహకారంతో ధర్మవరం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఐఏఎస్ ఫ్రీ కోచింగ్ పరీక్షకు 90 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అందులో 28 మంది అభ్యర్థులు ఢిల్లీలో కోచింగ్ తీసుకోవడానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా, కోచింగ్, వసతి సౌకర్యాలకు మంత్రి సత్యకుమార్‌యాదవ్, సహకరిస్తామని తెలిపారు. ఆయన 28 మంది అర్హులందరినీ అభినందించారు. వారి విజయానికి మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ లక్ష్మియ్య, ఐఏఎస్ అకాడమీ ఫౌండర్, సబ్ కలెక్టర్ వినూత్న, అభిషేక్ ఐఏఎస్ వంటేరు శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు అర్హులందరికీ మంచి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా సాధనలో సమర్థతను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సివిల్ సేవలపట్ల ప్రేరణను పెంపొందించడానికి సంస్కృతి సేవా సమితి కృషి చేస్తోంది. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని సమితి సంకల్పించింది.

## జనం మధ్య పోలీసుఅమరవీరుల ఫ్లెక్సీలు



ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న సిఐ శేఖర్

**గోరంట్ల, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని పాలసముద్రం క్రాస్ 44వ జాతీయ రహదారిలోని 4 రోడ్ల కూడలిలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి స్థానిక సిఐ శేఖర్ ఆధ్వర్యంలో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ నెల 21 నుండి 31వతేదీ వరకు జరిగే సంస్మరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పోలీసు యోధులారా వెలకట్టలేని మీ త్యాగాలకు ఇవే మా హృదయపూర్వక నివాళులు అంటూ అందులో పొందుపరిచారు.

## తగరకుంట రహదారి గుంతలమయం



బురద గుంతలో ఇరుక్కుపోయిన ట్రాక్టర్

**కనగానపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తగరకుంట గ్రామంలో తగరకుంట తూముచెర్ల రహదారి రెండు అడుగుల లోతు పైగా గుంతలు ఏర్పడి దాదాపు కిలోమీటర్ వరకు రెండు అడుగల లోతు గుంతలు పడి రోడ్లు కాస్త గుంతల మయంగా మారింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఇటీవల వర్షానికి ఆ గుంతల్లోకి నీళ్లు చేరడంతో ద్విచక్ర వాహనదారులు ఆ గుంతల్లోకి పడి ప్రమాదాల భారిన పడుతున్నారు. ఆటోలు, ట్రాక్టర్లు, వ్యాన్లు జీపులు వాహన దారులు అయితే మరీ ఘోరం ఆ బురద గుంతలో ఇరుక్కని నానా అవస్థలు పడుతున్నారు. నిన్న ఆదివారం రాళ్లలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ దాదాపు మూడు అడుగు లోతు ఉన్న గుంతలో దిగడంతో ట్రాక్టర్ ఉన్న రాళ్లు ఒకపక్కకు ఒరగడంతో ట్రాక్టర్ ఆ గుంతలో ఇరుక్కుపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుంతలు లేకుండా రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

## పక్కా దాడిలో ఫంకా నేత పట్టివేత

**గోరంట్ల, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

కర్ణాటక అక్రమ మద్యాన్ని వ్యాపారం కోసం నిలువచేసిన వైసిపి నేతను గోరంట్ల పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. గోరంట్ల మండలం బూదిలి వైసిపి ఎంపిటిసి ఈడిగ మంజునాథ్ గ్రామ చివరలోని కల్లు అంగడి సమీపంలో కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను అక్రమంగా నిల్వ చేశాడన్న సమాచారం మేరకు గోరంట్ల సిఐ శేఖర్ తన సిబ్బందితో ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడిగ మంజునాథ్ అక్రమంగా నిల్వ వుంచిన 196 మద్యం టెట్రా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకుని మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని మంజునాథ్‌ను పెనుకొండ కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు.

## పత్తి చలపతి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు

**పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 20 ప్రభాతవార్త**



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి

పుట్టపర్తి నియోజకవర్గ జనసేన సేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ తండ్రి పత్తి చలపతి ఇటీవల మృతి చెందారు.ఆయన వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పత్తి చలపతి అన్న గారు మృతి చెందడంతో అనంతపురంలో నివాసం ఉన్న పతత్తి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సింధూర రెడ్డి పరామర్శించారు.పత్తి చలపతి సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగారని ఆ తర్వాత జనసేన పార్టీలో అత్యంత చురుగ్గా నియోజకవర్గంలో ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి పత్తి చలపతి అని ఎమ్మెల్యే పల్లె సింధూర కొనియాడారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పత్తి చలపతి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.

## హైయర్ పెన్షన్ల సమస్యల పరిష్కారానికి ఆర్టీసి యాజమాన్యం సహకరించాలి



గ్యారేజీలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**పుట్టపర్తి టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త**

హయ్యర్ పెన్షన్ సమస్యల పరిష్కారానికి ఆర్టీసి యాజమాన్యం సహకరించాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జిలాన్ భాష సిఐటియు జిల్లా కార్యదర్శి బిఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు.వారు ఆదివారం పుట్టపర్తి డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్యికులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పుట్టపర్తి ఆర్టీసీ గ్యారేజీ లో పనిచేసే కాంట్రాక్ట కార్మికులతో వారు మాట్లాడుతూ సుప్రీకోర్టు తీర్పు అమలు నేపథ్యంలో ఉత్పన్న మవుతున్న సమస్యలపై ఎస్ డబ్ల్యూఎఫ్ నిరంతం ఆందోళన పోరాటం చేస్తున్నదన్నారు.ఈ కేవైసి ససమస్యలు కొన్ని పరిష్కరించబడనవనీ వేగవంతంగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.కోర్టుతీర్పు అమలు నేపథ్యంలో వస్తున్న సమస్యలపై పోరాడుతున్న ఏపీఎస్ ఆర్టీసిగా ఉన్న సమయంలో హైయర్ పెన్షన్‌కు ఆప్షన్ ఇచ్చి 1996 నుండి 2014 మధ్య పూర్తి జీతం పై ఈపిఎస్ కు నిధులు చెల్లించి తిరస్కరించబడిన 8934 మంది వద్ద నిధులు రికవరీ చేసిన డబ్బులను వడ్డీతో సహ కార్మికులకు చెల్లల్లించాలని డిమాండ్ చేశారు.

## అంతర్‌రాష్ట్ర కూలీలకు సిఐ అవగాహన



ఇతర రాష్ట్ర కూలీలకు అవగాహన కల్పిస్తున్న సిఐ

**గోరంట్ల, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని పాలసముద్రం పంచాయతీ పరిధిలోని కుబేర హిల్స్ ప్రాంతంలో నివాసం ఉండే ఇతర రాష్ట్రాల కూలీలతో గోరంట్ల సిఐ శేఖర్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ ఉపాధి నిమిత్తం మీ కుటుంబపోషణ కోసం రాష్ట్రాలు వదిలి ఉపాధి కోసం వచ్చారని నేరం చేసే ఆలోచనలు లేకుండా వాటిలో ఇన్వాల్వ్ కాకుండా వుండాలని అవగాహన కల్పిస్తూ అనంతరం కేంద్ర ప్రభుత్వం యొక్క బీమా వివరాలను వారికి తెలియచేస్తూ ఇన్సూరెన్స్‌ను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.

## నీరు చెరువులోకి చేరేలా ప్రయత్నం



వృదాగా పోతున్న నీటికి అడ్డుకట్ల వేస్తున్న గ్రామస్తులు

**బత్తలపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని అప్పరాశ్చెరువు గ్రామంలోని చెరువులోకి రాకుండా పక్కన వృదాగా పోతున్న నీటిని చెరువులో చేరేలా గ్రామస్థులు ఇసుకమూటలను అడ్డువేసి నీటిని చెరువూలోకి వచ్చేలా చేశారు. బిజెపి మండలకన్వీనర్ వీరనారప్ప ఆధ్వర్యంలో పలువురు గ్రామస్థులు కలసి గొట్లూరు నుండి సంగమేశ్వరం వంక లోకి వెళుతున్న వృదానీటికి అడ్డువేశారు. ఇసుకమూటలను నీటి ప్రవాహానికి అడ్డుగా వేసి నీటిని చెరువులో చేరేలా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృదానీటిని చెరువులోకా చేర్చితే భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందనే ఈ పనిచేశామన్నారు.

## మాజీ సర్పంచ్ మాధవప్ప మృతి

**కొత్తచెరువు అక్టోబర్ 20 ప్రభాతవార్త**



మాధవప్ప (ఫైల్ ఫోటో)

పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాధవప్ప 70 ఆదివారం గుండెపోటుతో హఠాత్ మరణం పొందారు.ఉదయం పొలం పనుల నిమిత్తం వెళ్ళగా అక్కడే గుండెపోటుకు గురి అయి కుప్పకూలీ అక్కడే పడిపోవడంతో స్థానికులు హుటాహుటిన పుట్టపర్తి సూపర్ స్పెషాలీటి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.గతంలో కాంగ్రెస్ ప్రస్తుతం వైసీపి లో చురుకైన నాయకుడిగా ఎదిగారు. పార్టీలో కురుబ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్‌గా పనిచేస్తూ క్రియాశీలక పాత్రను పోషిచారు.సర్పంచ్‌గా ఐదు సంవత్సరాలు పనిచేసి ఇటీవల వైసిపిలో మంచి నేతగా పేరుపొందారు ఆయన మరణం పట్ల కాంగ్రెస్,వైసిపి నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఆయన మృతదేహానికి పుట్టపర్తి ఎంపిపి ఏవీ రమణారెడ్డి,మాజి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి, వైసీపి మండల కన్వీనర్‌లు నరసారెడ్డి,మాజి కన్వీనర్ గంగాధర్,పుట్టపర్తి జడ్పిటీసి లక్ష్మినరసమ్మ,మాజీ సర్పంచ్ చిత్తరంజన్‌రెడ్డి,జగరాజుపలల్లి సూర్య నారాయణ రెడ్డి,జగరాజుపల్లి సర్పంచ్ మల్లిరెడ్డి,రాచువారిపల్లి సర్పచ్ వెంకటప్ప, పెడపల్లి మాజీ సర్పంచ్ శ్రీరామ్‌నాయక్,సర్పంచులు మురారి, మురళీలు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు